# దేవుని ఏకత్వము

## (ONENESS OF GOD)

## (దేవుడు అద్వితీయుడు)

గ్రంథకర్త WRITER:
PASTOR : R.WEY
GERMANY

అనువాదము:-
పాస్టరు: రూబేను గార్లపాటి
పొన్నూరు.

1



# దేవుడు ఏకత్వము (దేవుడు అద్వితీయుడు)

## (ONE NESS OF GOD)

ద్వితి 6:4 **(Deut)**:- "ఇశ్రాయేలు వినుము, మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా".

నిర్గమ 20:3 (**Exodus** 20:3) :- "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు". (క్రీ॥పూ1450).

### అన్యదేశాలు - యూదా దేశము

### (The Heathen Nations - Jewish Nation)

- ఒక్కొక్క అన్య దేశముల వారు వారి వారి దేవతలను, వివిధ రూపాలలో చెక్కలతోను, లోహములతోను విగ్రహాలను చేసికొని యున్నారు. వారికి దేవుని ప్రత్యక్షత లేదు. అయితే పిచ్చి భ్రమలతో కూడిన మూఢ భక్తిని అనుసరించారు.

- అయితే యూదా వారు మాత్రము దేవుని ప్రత్యక్షతను పొంది యుండిరి, ఆ ప్రత్యక్షత అబ్రహాముతో ప్రారంభించబడింది, దేవుని మార్గాలు మరియు ధర్మశాస్త్రము మోషే ద్వారా ఇవ్వబడ్డాయి. దేవునిచే ఎన్నుకొనబడిన సమూల ఇశ్రాయేలు దేశమంతయు దేవుని ప్రత్యక్షతను పొందియుండిరి.

**యెషయా (Iseah) 44:6** :-"ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా ప్రభువు వారి విమోచకుడైన సైన్యములకధిపతియగు యెహోవా ప్రభువు ఈలాగు సెలవిచ్చుచున్నాడు, నేను మొదటివాడను కడపటి వాడను నేను తప్ప ఏ దేవుడును లేడు".

"ఆయన ఒక్కడే నిజమైన దేవుడు" (He alone is theONLY TRUE GOD). ( క్రీ॥పూ 700)

**యెషయా 45:5,6 (** Iseah**45:5,6):-**

* 'నేను యెహోవాను (ప్రభువును), మరి ఏ దేవుడును లేడు నేను తప్ప ఏ దేవుడును లేడు".
* "తూర్పు దిక్కునుండి పడమటి దిక్కు వరకు నేను తప్ప ఏ దేవుడును లేడని జనులు తెలుసికొనునట్లు నీవు నన్ను ఎరుగకుండి నప్పటికిని నిన్ను సిద్ధపరచితిని యెహోవాను నేనే నేను తప్ప మరి ఏ దేవుడును లేడు".

**ఆయన ఒక్కడే మార్పులేనివాడు (He alone is the One that never changes)**

**మలాకీ 3:6** :- "యెహోవానైన నేను మార్పులేని వాడను". (క్రీ ॥పూ 400).

# దేవుడు ఆత్మయై యున్నాడు (God being spirit)

యోహాను 4:24 (John) :- "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను". (క్రీ॥శ 30).

**లేఖనములను బట్టి మనమెరుగుదుము:-**

A: అద్వితీయుడగు సత్యదేవుడు **(There is only one true God )** (ద్వితి (Deut) 6:4)

- ఆయన నిత్యుడు - అంతములేని దేవుడు (తిమోతి 1:17)
- ఆయన మార్పులేని వాడు (మలాకి 3:6)
- ఆయన సృష్టంతటికి పైవాడు (యోహాను (1:1-3)
- సర్వము ఆయన యందు సృజింపబడెను (కొలొస 1:16-17)
- ఆయనే రక్షకుడు (యెష 43:14)

**దేవుని యొక్క స్వభావాలు** (God's Attributes)

సర్వజ్ఞాని **(Omniscience)**
సర్వమునెరిగినవాడు (యోహాను 16:30).
సర్వవ్యాప్తి **(Omnipresent)**
భూమ్యాకాశములందంతటి ఉన్నవాడు (యిర్మి 23:24)
సర్వశక్తిమంతుడు **(Almighty)**
సర్వాధికారము గలవాడు (ఆది 17:1, ప్రక 1:8)
మార్పులేనివాడు **(Unchangeble)**
(మలాకీ 3:6).

**దేవుడొక్కడే** (Only one God)

- నిజదేవుడొక్కడే అని లేఖనములు సెలవిచ్చుచున్నవి.
- యెహోవా (ప్రభువు) తప్ప, వేరొక దేవుడు లేడు, విమోచకుడు లేడు, రక్షకుడు లేడని లేఖనములు సెలవిచ్చుచున్నవి.
- ఆయన అన్నింటి కంటే ముందుగా ఉన్నవాడు, ఆయనే సమస్థమునకు ఆధారభూతుడు (కొలొస్స 1:17).
- సృష్టింతయు ఆయనను మాత్రమే ఆరాధించవలయును.



- విగ్రహారాదనను ఆయన సహించడు (నిర్గ 20:1-5).
- దేవుని పట్ల మానవుని యొక్క ఊహా కల్పితాలు విగ్రహాలు. దేవుడు ప్రత్యక్షత లేకుండా తెలియపరుచుకొనడు.

**బైబిలు నందలి బాగాలు** (Divisions of the Bible)

- పాత నిబందన : 39 పుస్తకములు
- ఆదికాండము నుండి మలాకీ గ్రంథము
- దేవుని ధర్మశాస్త్రము మోషే ద్వారా ఇయ్యబడే ముందు, దేవుడు వివిధములైన నిబంధనలను చేసియుండెను.

**హేబేలు నుండి హనోకు, నోవహు** (From Abel to Enoch, Noah); (పశ్చాత్తాపము, విధేయత, అర్పణ - రక్తము నందు విశ్వాసము, ఆయనను మాత్రమే ఆరాధించుట.)

- అబ్రహాము **(Abraham)** - అదే విదానములో కొనసాగుట, అయితే సున్నతి **(Circumscicion)** జోడి చేయబడింది.
- యేసుక్రీస్తు సిలువపై తన ప్రాణము(పెట్టు) నర్పించు నాటివరకు మాత్రమే ధర్మశాస్త్రము బలముగలదైయుండెను.

## పాతనిబంధన గ్రంథం (OLD TESTAMENT)

యేసుక్రీస్తు కలువరి సిలువపై తన బల్యర్పణను మానవాళి రక్షణార్థమై జరిగించడముతో ధర్మశాస్త్రము సంపూర్తి చేయబడింది. ఆనాటివరకు ధర్మశాస్త్రము బలము గలదైయుండెను. (మత్తయి 5:17, యోహాను 19:30).

**ముఖ్యఉద్దేశం :-**

1. దేవుడు తనను తాను మానవులకు బయల్పరుచుకొనడం.
2. పాపియైన మానవుడు పరిశుద్ధ పరచబడి ఆయక రాకడ కొరకు సిద్ధపరచబడవలసిన అవరత ఉందనితెలియజేయుట.
3. ఆయనలో దేశమును సిద్ధపరచుట.
4. యూదా చరిత్రతో ఎంతో బాగస్వామి అగుట.

## దేవుని ప్రత్యక్షత వలన గ్రహింపు

## దేవుడు బయలుపరచితేనే తప్ప మనము స్వతహాగా ఏమి గ్రహించలేము (లూకా (Luk) 10:22, మత్తయి (Matt) 16:17).

- ఆత్మయొక్క ప్రత్యక్షత వలన ప్రతి గ్రహింపు మనకు కలుగుతుంది. (యోహాను (John) 1:48).
- ఆయన ప్రతి సంగతిని మనకు తెలియజేయువాడని మనము గ్రహించాలి (దాని 2 : 20).
- తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలు పరచకుండా ప్రభువైన యెహోవా ఏమియు చేయడు (ఆమోసు 3:7).

o అద్వితీయుడైన సత్యదేవుడుగా మరియు జీవము గల దేవుడిగా ఆయనే తనను తాను బయలుపరచుకొనెను.
(ఆది 17:21; నిర్గమ 3:4; ద్వితి 6:4).

o ఆదాము నుండి - నోవహకు - అబ్రహామునకు.

o మోషేకు మరియు ఐగుప్తుకు - యిశ్రాయేలీయులకు - యిశ్రాయేలీయుల రాజులకు.

o దేవుడు వారి మధ్య సూచనలు, మహత్కార్యాలను జరిగించెను.

o దేవుడు తాను ఏర్పరచుకొనిన ప్రవక్తల ద్వారా మాట్లాడెను.

o విభిన్నమైన వ్యక్తులను పిలుచుకొని వారిని అభిషేకించి (దేవుడు) తన చిత్తమును వారి ద్వారా తన ప్రజలకు బయలు పరిచెను.. (యెష 6:8-10).

o వారు (ప్రవకలు) భవిష్యత్ జరగబోయే వాటిని తెలియజేసిరి.

o అంత్యదినమున రానైయున్న రక్షకుడైన మెస్సీయాను గూర్చివారు (ఆప్రవక్తలు) తెలియజేసిరి. (యెష 9:6-7).

పాతనిబందన ప్రవచనాలన్నింటిలో, దేవుని ప్రణాళిక ఏమనగా దుష్టుని కార్యాలను నాశనము చేసి మానవాళిని రక్షించడమైయున్నది, అయితే అందకార శక్తులలో కూరుకొని పోయని మానవాళికి దేవుని ప్రణాళిక అర్ధము కాకపోయెను.



**ఎందుకని? (Why)** :బైబిలు ఈ విదంగా సెలివిచ్చుచున్నది.

* "లోకాధికారులలో ఎవనికిని తెలియదు, అది వారికి తెలిసియుండిన యెడల మహిమా స్వరూపియగు దేవుని సిలువ వేయపోయియుందురు". (I కొరింది 2:8).

* దేవుడు తన ప్రణాళికను మరుగు పరిచియుండెను. కావున ఆయన మన పక్షముగా యుద్ధము చేసి అందులో జయము పొంది మన కొరకు రక్షణ తెచ్చి యుండెను! "ఆయన పునరుత్థానుడైన తరువాత ఆ సంగతులన్నింటి బయలు పరచెను". (లూకా (Luke) 24:45 -48).

**దేవుని ప్రణాళికలు దేవుని వలన నెరవేరడం ఆయన యొక్క గొప్ప మర్మమై యున్నది : (This is the great mystery He plans tocome by himself)**

* ........ మానవ రూపములో -శరీరమునందు, సిలువపై మన కొరకు తన రక్తము చిందించెను.

* హెబ్రి 2:14:- "కాబట్టి పిల్లలు రక్తమాంసము గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు, జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకు ఆయన రక్తమాంపములో పాలివాడయెను".

**ఈ దినాల్లో కూడా అనేకమంది కొరకు ఒక మర్మము :**
**(Even todays for many a mystery):**

* I తిమోతి (Timo) 3:16 :- "నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చినమర్మము గొప్పదైయున్నది. ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయము నీతిపరుడని తీర్పునొందెను. దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను. ఆరోహణుడై తేజోమయుడయ్యెను".

* ఆ వాక్యము శరీరధారియై మన మధ్య సంచరించెను.

* యోహాను (John)1:14 :- "ఆ వాక్యము శరీరదారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివశించెను. తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె ఆయన మహిమను కనుగొంటిమి".

* ప్రవక్తలు ప్రవచించిన భవిష్యత్ విషయాలు గతించినవి వాటిని మనము దాటియున్నాము.

## “అద్వితీయ సత్యదేవుడు ఎందుక శరీరాన్ని ధరించాడు” అందుకు 8 కారణాలు

**(8 Reasons “Why the ONE TRUE GOD Prepared himself a Body”)**

* I యోహాను 4:2 : “యేసుక్రీస్తు శరీరదారియై వచ్చెనని ఏ ఆత్మ ఒప్పకొనునో అది దేవుని సంబంధియైనది”.

* I యోహాను 4:3 : “ ఏ ఆత్మ ఒప్పకొనదో అది దేవుని సంబంధమైనది కాదు. దీనిని బట్టియే దేవుని ఆత్మను మీరెరుగుదురు. క్రీస్తు విరోధి వచ్చునని వినిన సంగతి ఇదే. ఇది వరకే అది లోకములో యున్నది.

1. **పాతనిబంధన, క్రొత్తనిబంధనల క్రిందనున్న వారిని రక్షించుటకు ఆయన తన వాగ్ధానము నెరవేర్చుగలడు కాబట్టి.** (So that he can fuifill his promises to those who under the old and new convanant):

* హెబ్రి 2:14,15 :-కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసము గల వారైనందున ఆ ప్రకారమే మరణము యెక్క బలము గల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకు ఆయన కూడా రక్తమాంపములో పాలివాడయ్యెను.

* మరణభయము చేత జీవితకాలమంతయు దాస్యమునకు లోబడిన వారిని విడిపించును.

2. **ఆయన మనకు మధ్యవర్తియై యున్నాడు (So He could become our mediator) :**

మన మధ్యవర్తియైన క్రీస్తు సర్వమునెరిగిన సర్వజ్ఞానియై యుండి, దేవునితో సహానుభవము గలవాడైనప్పటి మన బలహీనతలను బట్టి మానవుడయ్యాడు. కావున ప్రధాన యాజకుడిగా దేవుని యెదుట ఉండగలడు.

**హెబ్రి (Heb)4:15:-** “మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో సహానుభవము లేని వాడు గాని, సమస్థ విషయములలో మనవలె శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను”.



3. **ఆయన ధర్మశాస్త్రము నెరవేర్చి ఆయన నీతిని కృపను మనకు అనుగ్రహించెను.** (So that he can fulfill the and Reveal his righteousness and Grace to us):

* మత్తయి (Matt) 5:17 :- “ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలించవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టి వేయుటకు నేను రాలేదు”.

* ఈ వచనాలతో పోల్చి ధ్యానించుము మత్తయి 3:15 రోమా 3:3, రోమా 10:4, 1 యోహాను 2:7.

4. **ఆయన మనకు ప్రభువు మరియు రక్షకుడు, ఆయన రక్తము వలన లోకపాపము నుండి మనలను కొన్నాడు.** (To become our Lord and saviour, (He to buy us from the world of sin, by His blood):

* I కొరింధీ 6:20 :- “మీరు మీ సొత్తుకాదు, విలువ పెట్టి కొనబడిన వారు, గనుక మీ దేహముతో దేవుని మహిమ పరుచుడి”.

ఈ క్రింది వాక్యబాగాలను కూడా ధ్యానించండి.
I పేతురు 1:18-19, ఫిలప్పీ(Phil) ) 1:20, I(Cori) కొరి 7:20

5. **ఆయనను ప్రేమించి ఆయన యందు విశ్వాసముంచిన వారు తీర్పు లోనికి రారు** (So that those that love and trust him will not come into Judgement)

* యెషయా 53:5 :- “మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచ బడెను, మన దోషములను బట్టి నలుగగొట్టబడెను, మన సమాదానార్థమైన శిక్ష అతని మీద పడెను, అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది”.

* (యోహాను 11:25).“యేసు - పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాముంచినవాడు చనిపోయినను బ్రదుకును”.

* యోహాను 3:18 :- “ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపని వాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునుపే తీర్పు తీర్చబడెను”.

6. **అపవాది క్రియలను నాశనము చేసి మరణము యొక్కయు పాతాళము యొక్కయు తాళపు చెవులను ఆయన కలిగియున్నాడు.** (Sothat he can destroy the works of Devil and recieve the keys of Dead hell and the grave).

* యాకోబు 4:12 :- "ఒక్కడే ధర్మశాస్త్రమును నియమించి న్యాయము విధించువాడు ఆయనే రక్షించుటకును నశింపచేయుటకును శక్తిమంతుడై యున్నాడు".

* I యోహాను 3:8 :- "అపవాది మొదట నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంది. అపవాది క్రియలను లయ పరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను".

* ప్రక (Rev) 1:18 :- "నేను మొదటి వాడను కడపతి వాడను మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను. మరియు మరణము యొక్కయు పాతాళ లోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో ఉన్నవి"

7. **మన కొరకు కలువరి సిలువపై ఆయన (యేసు) తీర్పునొందెను.** (So that He can take our Judgement on Him that would be at cross calvary):

* యోహాను 1:29 "మరునాడు యోహాను యేసు తన యొద్దకు రాగా చూచి - ఇదిగో లోక పాపములను మోసికొని పోవు దేవుని గొర్రె పిల్ల". అనెను.

* రోమా 4:25 "ఆయన మన అపరాదముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతి మంతులముగా తీర్చబడుటకై లేపబడెను". ఈ వచనాలను కూడా ద్యానించుము. (రోమా 8:32,34, యెష 53:4-6).

8. **మనము పరలోక పట్టణములో తనతో కూడా ఉండుటకు మరియు ఆయన పరలోక మహిమ కొరకు మనలను సిద్దపరిచెను.**(So that He can prepase us for his heavenly glons and be come Holy Nation unto Him)

* 1 పేతురు 2:9 "మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము; ఏర్పరచబడిన వంశమును రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు".

(యెష 43:21, ప్రక 1:6 కూడా ద్యానించుము.)



## రక్షకుడు ఒక్కడే - దేవుడు
## (One saviour -God)

* యేసుక్రీస్తు దైవ స్వభావము.

* యేసుక్రీస్తు తనకు తానే రక్తమాంసములు గల శరీరమును ధరించిన వాడై యుండి, ఆయన రక్తమును మరియు ప్రాణమును సిలువపై అర్పించాడు.

* హెబ్రి 9:22 :- "మరియు ధర్మశాస్త్రము ప్రకారము సమస్థ వస్తువులను రక్తము చేత శుద్ధీకరించబడి యుండుననియు సామాన్యముగా చెప్పవచ్చును.

* శరీరదారియైన యేసు మరియ గర్భము గుండా ఈ లోకములో ప్రవేశించెను.

* (యెషయా 7:14; 9:6-7, మత్తయి 1:18-23)

* ఆశరీరము లేకుండా విమోచన లేదు.

## మాంస యుక్తమైన దేహమందు దేవుని ప్రత్యక్షత
(God manifest in the flesh)

**ఆయన యొక్క దైవస్వభూవము:-**

* ఆయన యొక్క ఇహపరమైన స్వభావము - మానవుడు - మాంసదేహము

* మానవుని లాగా ఆయన అలసిపోయాడు, ఆకలి, దప్పికగొనియున్నాడు, నొప్పి మరియు బాదలను అనుభవించాడు.

* మానవునిలాగా ఆయన అన్ని తెలియకుండా ఉండలేదు.

* మానవునిలాగా మాట్లాడాడు, ప్రార్థించాడు.

* మాంసయుక్తమైన దేహము నిష్ప్రయోజనమైనది.

* (రోమా 9:5).

## మాంస యుక్తమైన దేహమందు దేవుని ప్రత్యక్షతగల ఒకే దేవుడు
## (The one God manifest in Flesh)

* యేసు దేవుని లాగా ...... ఆయనకు అన్నీ తెలియును.

* ఆయన యొక్క సృష్టిపైన ఆయన తన శక్తిని చూపించాడు.

* ఆయన తన వాక్కుచేత - దుర్మాత్మలిపై శక్తిగలవాడైయుండెను.

* ఆయన తన వాక్కుచేత - సమస్థరోగాలను బాగుచేశాడు.

* సిలువపై ఆయన తన మాంసయుక్తమైన దేహమందు మరణించుట ద్వారా తన కార్యములన్నింటిని సంపూర్తిచేశాడు - ఆయన సర్వశక్తిమంతుడు.
* మానవ శరీరాన్ని ధరించిన యేసు వేరొక దేవుడు మరియు వేరొక రక్షకుడు కాదు, ఆయనే పాతనిబంధన యందు తెలియపర్చబడిన నిత్యుడగు దేవుడు. ఆయన దేవుని కుమారుడు కాదు దేవుడు. దేవుని కుమారునిగా తన్నుతాను తెలియపరుచుకొని బెత్లెహేమునందు జన్మించియున్నాడు.

### ఎందుకు ఆయన దేవుని కుమారునిగా పిలువబడియున్నాడు?
### (Why he called the son?).

* ఒక బాగము - ఆయన మరియ కుమారుడై యుండెను.
* మరొక బాగము - పరిశుద్ధాత్మవలన ఆయన రక్తమాంసములు గల వాడయ్యెను (అనగా మరియ పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించినది).
* ఆయన మన రక్షకుడిగా అగుటకు రక్తమాంసములు గల శరీరాన్ని ధరించాడు గనుక ఆయన రక్తమును మనకొరకు చిందించాడు. ఆత్మకు రక్తము ఉండదు. (ఆత్మ రక్తమును కలిగి యుండలేదు).
* **ఆయన విధులు :** ఆయన మన ప్రధాన యాజకుడు, మధ్యవర్తి మరియు ఉత్తరవాది.
* మనము పరిపూర్ణులుగా ఉండునంతకాలము ఆ విధులు ఎక్కువగా అవసరము లేదు. ఎందుకనగా అక్కడ పాపము లేదు. ప్రభువుల ప్రభువుగా - ఆయనకు కిరీటము గ్రహింపబడెను.

### క్రీస్తు యొక్క ద్విస్వభావము (Dual native of Christ):

* ఉదా: యోహాను 8:53-58
* యోహాను 8:56:- "మీ తండ్రియైన అబ్రహాము నా దినము చూతునని మిగుల ఆనందించెను, అది చూచి సంతోషించెను అనెను".
* "అందుకు యూదులు - నీకింక ఏబది సంవత్సరములైనను లేవే, నీవు అబ్రహామును చూచితివా? అని ఆయనతో చెప్పగా!" (యోహాను 8:57).
* యోహాను 8:58:- "యేసు - అబ్రహాము పుట్టక మునుపే నేనున్నానని మీతో నిశ్చయముగా చెప్పచున్నాననెను".



* దేవుడిగా యేసు అబ్రహామునకు ముందటివాడు! అయితే మనిషిగా కాదు! యూదులు ఆయనను మానవునిగా చూస్తున్నారు గాని ఆయన దేవుడైయున్నాడని వారు గ్రహించలేకపోయిరి. గ్రహించకపోగా ఆయన మానవుడై యుండి దేవునిగా ప్రకటించుకొనుచున్నాడని అపార్థము చేసికొని యుండిరి.

### తనకు తాను బయలుపరచబడిన అద్వితీయ దేవుడు
### (One God revealed himself)

*1. తండ్రిగా - సృష్టికర్త - గతము
2. కుమారునిగా - విమోచన (విమోచకుడు) - క్రీ॥శ 33
3. పరిశుద్ధాత్మునిగా - ఆదరణకర్త (ప్రస్తుతము) - క్రీ॥శ 33

పై మూడు ప్రత్యక్షతలు గలవాడు ఒకే ఒక్కడు (ఆయనే యేసు). దేవుడు, ముగ్గురు దేవుళ్ళు కాదు !!

కొలొస్స 2:8:- "ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోక సంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకారమైన నిరర్థక తత్వ జ్ఞానము చేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి".

కొలొస్స 2:9 :- "ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివశించుచున్నది".

కొలొస్స 2:10:- "మరియు ఆయన యందు మీరును సంపూర్ణులైయున్నారు; ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సైయున్నాడు".

### ఆయన యొక్క కుమారత్వము అవసరమా : ఎందుకు?
### (His sonship is nature, why?)

* కలువరిపై విమోచన తెచ్చుటకు.
* మనము ఆయనను తెలుసుకొనుటకు (I కొరింధీ 2:12)
* గతములో ఆయన చేసిన వాగ్దానములను నెరవేర్చుట, ఆయన తన సింహాసనముపై కూర్చుండుటకు.
* యూదులను మరియు అన్యులను పరిపాలించుట.
* సమస్థమును క్రమపరిచి ఆయన పాలించును.

(ప్రక 22:3-13 ధ్యానించండి)

**- సమాప్తము -**